RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్హ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 150 పేజీలు: 08 శనివారం15నవంబర్2025

# కాంగ్రెస్ హుషారు..కారు పరేషాన్

## కాంగ్రెస్ ప్రజా పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు..

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న..

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో అఖండ విజయం సాధించిన శుభ సందర్భంగా వారికి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఎన్నికలు నిర్వహించిన గెలుపు అనేది కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని నిరూపించడం జరిగిందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ టిఆర్ఎస్,బిజెపి పార్టీ లపైన భారీ మెజారిటీతో గెలుపొందడంతో పార్టీ కార్యకర్తల్లో ఆనంద ఉత్సవాలు వెదజల్లడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పట్టం కట్టడం గొప్ప విషయమని కొనియాడారు. ఇక స్థానిక ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవడం ఖాయమని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

